

# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

శనివారం 21 సెప్టెంబర్ 2024

6 పేజీలు





## దుర్గగుడిలో..

# భక్తులకు అవమానం



ఎపిసోడ్-2

దుర్గగుడిలో ఐఆర్ఎస్ అధికారిణి అండదండ నాకే అన్నట్టు వ్యవహరిస్తున్న ఆలయ ఇన్స్పెక్టర్. వివరాల్లోకి వెళితే ఆలయ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం అమ్మవారి ఖడ్గమాల పూజ చేసే సమయంలో 50116 రూపాయలు రసీదు ఉండి ఆర్జిత సేవ (ఖడ్గమాల) చేయించుకునే భక్తులకు ఎటువంటి ఆటంకాలు, అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయనకు ఉంది. కానీ ఆలయ ప్రాంగణం వేద ఆశీర్వచనం మండపంలో ఉండవలసిన సదరు ఆలయం ఇన్స్పెక్టర్ దర్జాగా కూర్చుని వేసుకుని తానే సర్వాధికారిలాగా కూర్చోవడం భక్తులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

**విజయవాడ, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** ఆలయం బయట అమ్మవారికి దర్బారు సేవ, పల్లకి సేవ జరిగే పవిత్ర మైన స్థలంలో భక్తులు అమ్మవారి దర్శనానంతరం అమ్మవారి పాదాల వద్ద కూర్చున్న భావంతో అక్కడ అమ్మను ధ్యానం చేసుకుంటారు. అయితే సదరు ఆలయ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం కుర్చీ వేసుకుని దర్జాగా కుర్చీలో కూర్చున్న విధానం అక్కడ ఉన్న భక్తులు చూసి మేము అమ్మవారి పాదాల దగ్గర కూర్చు న్నామా లేక అతని పాదాల దగ్గర కూర్చున్నమా అన్నట్టుగా అనిపించి భక్తులు ఆగ్రహంతో ఆ ఇన్స్పెక్టర్ మీద ఫిర్యాదు చేద్దాం అనుకున్నారు. కానీ ఆ సమయంలో పై అధికారులు ఎవరూ ఉండరని తెలుసుకొని ఏమీ చేయలేక భక్తులు ఆవేదనతో ఆలయం నుండి వెని తిరిగారు. ఖడ్గమాల పూజకు వచ్చిన భక్తులు ఆశీర్వచన మండపంలో ఆ ఇన్స్పెక్టర్ లేక పోవడంతో బయటకు వచ్చి ఆయన చూసి సందేహాలు అడుగుతుంటే కనీసం లేచి నిలబడి సమాధానం చెప్పకుండా (మిగతా 2లో..



ఐదు సంవత్సరాలలో మరింత అభివృద్ధి చేస్తాం

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

పాలచర్ల రాజవరంలో గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

## వందరోజులలోనే

# మంచిపాలన అందించాం

**జీలుగుమిల్లి, సెప్టెంబర్ 20(మనం న్యూస్)** : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల కాలంలో మంచి పాలన అందించామని ఐదు సంవత్సరాలలో పూర్తిస్థాయిలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. మండలంలోని పి.రాజవరం సచివాలయం వద్ద శుక్రవారం సర్పంచ్ సోయం కాంతమ్మ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ముఖ్య అతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రిబాలరాజు, అతిథిగా తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బోరగం శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగానే మండలంలోని (మిగతా 2లో..

## అక్టోబర్ 1 నుండి

# ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

- 10 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, అధికారులతో సమీక్ష
- కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ
- రైతు పండించిన ప్రతి గింజనూ కొంటాము
- రైతును ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధ్యాన్యం

నాదెండ్ల మనోహర్, ఆహారం %ఇ% పౌర సరఫరాలు వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రి



విజయవాడ సెప్టెంబర్ 20 మనం ప్రతినిధి : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి రైతునూ ఆదుకుని, రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. శుక్ర వారం విజయవాడ లెమన్ ట్రీ హోటల్‌లో ధాన్యం సేకరణపై వర్క్ షాపు ను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అక్టోబర్ 1 నుండి ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తున్నా మన్నారు. అందులో భాగంగానే 10 జిల్లాల జాయింట్ కలెక్టర్లతో పాటు, పౌర సరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, తూనికలు, కొలతలు, తదితర అధికారులతో సమీక్ష నిర్వహించామన్నారు. ఈ ఏడాదిలో 37 లక్షల మిలియన్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధమయ్యామని తెలిపారు. సాంకేతికతను ఉపయోగించి క్షేత్ర స్థాయిలో రైతు పండించిన ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆరుగాలం కష్టపడి రైతు పండించిన పంటను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలోని మూడు (మిగతా 2లో..



## రాష్ట్ర ముఖ్యమంత్రిచే

# ఉచిత ఇసుక ప్రత్యేక పోర్టల్ ప్రారంభం

- ఆన్ లైన్‌లో ఉచిత ఇసుకను పొందడం ఇక సులభతరం..
- జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. – జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: సెప్టెంబర్ 20, మనం బ్యూరో :** రాష్ట్ర ప్రజలు సులభంగా ఉచిత ఇసుకను పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఇసుకను ఉచితంగా ఇవ్వడమే కాకుండా ఆ ఇసుకను కేవలం రవాణా, నిర్వహణ చార్జీలను మాత్రమే చెల్లించి ఇంటి వద్దకే దిగుమతి చేసే సదుపాయంను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఉచితంగా ఇసుకను పొందటానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ పోర్టల్ నందు %నీశిశిచీరీ://గిగిగి.రీబిదీఖి. బిచీ.వీళిఖీ.రిదీ% నమోదు చేసుకుని రవాణా చార్జీలు చెల్లించి ఇసుకను పొందవచ్చునన్నారు. వినియోగదారుడు సంబందిత నిర్మాణ అనుమతులు, ఆదార్ కార్డు, ఫోన్ నెంబర్ ద్వారా ఇసుక లబ్యతను బట్టి 24 గంటలు బుకింగ్ చేసుకునే సదుపాయం ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇసుకను ఆన్లైన్ లో బుక్ చేసుకొన్న అనంతరం గనులు, భూగర్భ శాఖ వద్ద నమోదైన వాహనంలో మాత్రమే ఉచిత ఇసుక రవాణాకు అనుమతించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుని స్వంత వాహనం లేదా వారి ద్వారా ఏర్పాటు చేసుకున్న వాహనం లేదా గనుల శాఖ ఏర్పాటుచేసిన వాహనం వీటిలో ఏదైనా గనుల శాఖ వద్ద వాహనం నమోదు తప్పనిసరి అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగాన్ని చేసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ కోరారు.

# వందరోజులలోనే మంచిపాలన అందించాం

(మొదటిపేజీ తరువాయి)



పి.రాజవరం సచివాలయంలో గ్రామసభ నిర్వహించడం ద్వారా కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా సంక్షేమ పథకాలను గురించి వివరించారు.నిరుద్యోగ యువతకు అండగా ఉండి మెగా డీఎస్సీ తో 16,437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు ఇంటింటికి వెళ్లి 65.18 లక్షల మందికి 4.408 కోట్ల రూపాయలను పెన్షన్లను పంపిణీ చేయడంలో దేశంలోనే సంక్షేమ చరిత్ర సృష్టించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు నిద్ర లేకుండా చేసినటువంటి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు పద్ధతి కల్పించాలని అన్నారు.ప్రకృతి విలయతాండవానికి విజయవాడలోని పది రోజులు పాటు ప్రజలు నిద్ర,హారాలు మాని పేద ప్రజలు చాటుకున్న మహనీయులు నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ అని అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడినట్లు నుండి పేదల సంక్షేమ జయంగా పనిచేస్తుందని అన్నారు,మండలంలో ఆరు కోట్ల రూపాయలతో సి.సి రోడ్లకు త్వరలోనే పనులు నిర్వహించబడతాయని ఆయన అన్నారు. రూ.30 లక్షల రూపాయలతో పి.రాజవరం గ్రామంలో సి.సి రోడ్లు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.గ్రామ సచివాలయం వద్ద కొబ్బరి మొక్కని నాటారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్,మాజీ ఏ.ఎం.సి చైర్మన్ పారేపల్లి రామారావు, జనసేన, టి.డి.పి,బి.జె.పి మండల అధ్యక్షులు పసుపులేటి రాము,సుంకవల్లి సాయికృష్ణ, కొండపల్లి ప్రసాద్,ఎం.పి.డి.ఓ కె.కృష్ణ ప్రసాద్,తహసిల్దార్ సందీప్ గౌడ్, జనసేన, టి.డి.పి పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు సూరిశెట్టి మహేష్,దొంగ మురళి,కూటమి నాయకులు పద్దం వెంకటకృష్ణ,జాస్తి సత్యనారాయణ,గూడపాటి పుల్లయ్య,కర్రి మహేష్,తమ్మన సాంబ,ఉండవల్లి రామకృష్ణ,వెలగల అజయ్,తాటి శ్రీరామమూర్తి,కోలా మధు,బండారు అనిల్,శాఖమూరి సాయి,రూపా సత్యనారాయణ, ఉలవల శివ,పంచాయతీ కార్యదర్శి పి.అశోక్, నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దుర్గగుడిలో భక్తులకు అవమానం

(మొదటిపేజీ తరువాయి)

అలానే కూర్చొని మాట్లాడుతున్నాడు. ఆ ఇన్స్పెక్టర్ ప్రవర్తన చూసి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రదేశంలో పీఠాధిపతులు, అర్చకులు ,ప్రధానార్చకులు ఆలయ అధికారులు దేవాలయానికి వచ్చే ప్రముఖులు ఎవరూ కూడా ఇక్కడ ఆ విధంగా కుర్చీలో కూర్చునడం అనేది జరగదు కానీ ఇతను లోపల పూజ సమయంలో ఉండవలసిన స్థలంలో కాక బయట ఈ రకంగా కూర్చుని ప్రవర్తించటం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనను మనం పేపర్ ప్రతినిధి ఆలయ ఈవోకు ఫోటోలు వీడియో తో సహితం చూపించిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. అది ఎందుకనగా గతంలో ఈవోగా ఐఆర్ఎస్ అధికారి పనిచేసినప్పుడు ఇతను %బీ.బీ% గా ఉండటం చేత ఆ అధికారితో ఉన్న పరిచయాన్ని అప్పటినుంచి కొనసాగిస్తూ ఆ పరిచయాన్ని బలపరుచుకొని ఇప్పుడు ఆ అధికారి అండదండలతో ఇప్పుడున్న ఈవో రామారావుకి ఫోన్లు చేయించిన్నట్టు అందుకని ఈవో రామారావు అతను ఎలాంటి పనులు చేసిన అతని మీద చర్యలు తీసుకోవట్లేదు అని విశ్వాసనీయ సమాచారం. ఇప్పటికైనా ఎండోమెంట్ కమిషనర్ ఈ ఇన్స్పెక్టర్ పైన తగిన చర్యలు తీసుకోవాలని భక్తుల మనోభావాలను కాపాడాలని భక్తులు కోరుతున్నారు.

# అక్టోబర్ 1 నుండి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతాల్లో ఇలాంటి వర్క్ షాపులు నిర్వహిస్తామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతు ఖాతాల్లోకి డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఖరీఫ్ లో ధాన్యం కొనుగోలుకు రైతులందరినీ సంప్రదించి, మిల్లర్లను ఎంపిక చేసుకునే అవకాశం రైతులకే కల్పిస్తున్నామన్నారు. పారదర్శకంగా రైతాంగాన్ని కాపాడటానికి, వారికి భరోసా ఇచ్చేలా పని చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలుకు ముందస్తుగా పెద్ద సంఖ్యలో లారీలను సిద్ధం చేశామన్నారు. ప్రతి వాహనానికి జిపిఎస్ అనుసంధానం చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఇప్పటికే పంట నష్టం , తడిచిన దాన్యానికి సంబంధించి కొనుగోలు చేస్తామని ప్రకటించారన్నారు. అంతేకాకుండా రెండు రోజుల్లో దీనికి సంబంధించి విధి విధానాలు వెల్లడిస్తామన్నారు. రైతు నష్ట పోకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతుకు అండగా ఉంటామన్నారు. ఇండస్ట్రీలకు ఏవిధంగా అయితే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అండగా ఉంటుందో అదేవిధంగా రైతుకు సాంకేతికతో సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తొలుత మంత్రి అధికారులతో సమీక్ష చేసి వారితో మాట్లాడుతూ వరదల్లో పనిచేసిన విధంగానే క్షేత్ర స్థాయిలో కూడా అందరం ధాన్యం కొనుగోలులో కూడా ఒక టీమ్‌గా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. వరదల్లో మన డిపార్ట్ మెంట్ పనితీరుపై 91 శాతం సక్సెస్ తో మంచి పేరు వచ్చిందని అందుకు ముఖ్యమంత్రి కూడా మెచ్చుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా రైతును కాపాడటం కోసం ఈ సమావేశం నిర్వహించటం జరుగుతోందన్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు తగిన జాగరూకతతో వ్యవహరించాలని, తగిన లాజిస్టిక్స్ కూడా రెడీ చేసుకోవాలన్నారు. గన్నీ బ్యాగ్స్, లేబర్, (%స్త్రఉఊ%) రవాణా వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, వీటి వల్ల రైతు ఇబ్బందులు పడకూడదన్నారు. సోషల్ మీడియా, మీడియాను ఉపయోగించుకొని రైతులకు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోళ్ల సమాచారం అందించాలన్నారు. రైతు కల్లం దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తే రైతు చాలా సంతోషిస్తారన్నారు. రైస్ మిల్లర్స్ దగ్గర క్యూలు ఉండే పరిస్థితి ఉండకూడదన్నారు. అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో 70 శాతం వ్యవసాయంపై ఆదారపడి జీవిస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ జీ. వీరపాండ్యన్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. జీఎల్టీ సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధమ్యాలను గుర్తించి అధికారులు పనిచేయాలన్నారు. ముఖ్యంగా రైతు పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు సకాలంలో చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో అవగాహనా సదస్సులు నిర్వహించాలన్నారు. మార్క్ ఫెడ్ వీసీ, ఎండీ డాక్టర్. మనజిర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ ముందస్తు ప్లాన్‌తో ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు.

# సమాజానికి ఉపయోగపడాలనే ఆలోచన ఉత్తమమైంది

**మైలవరం, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** ఉత్సాహంగా సాగిన లయన్స్ క్లబ్ జూబ్లీ హరిత, మరియు మైలవరం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంతో రక్తదానం శిబిరం జరిగినది. సమాజానికి ఉపయోగపడాలనే ఆలోచనతో లయన్స్ క్లబ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఉత్తమమైనవని లయన్స్ క్లబ్ పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్‌పర్సనష్ లయన్ ఎస్‌వీఎన్.నివృత్త రావు చెప్పారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం, లయన్స్ క్లబ్ విజయవాడ జూబ్లీ హరిత, వరుణ్ మోటార్స్ ప్రవేట్ లిమిటెడ్ సంయుక్తం ఆధ్వర్యంలో వరుణ్ మోటార్స్ అధినేత ప్రభు కిషోర్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక మెయిన్ రోడ్డులోని వరుణ్ మోటార్స్ దగ్గర పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. రక్తదానం శిబిరం, మొక్కల పంపిణీ, అవయవదానం, క్యాన్సర్‌పై అవగాహనా ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమాలకు నివృత రావు హాజరై వాటిని ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో నిజంగా సహాయం అవసరమైన వారిని గుర్తించి వారికి ఉపయోగపడేలా లయన్స్ క్లబ్ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ప్రభు కిషోర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి ఏడాది రక్తదానం శిభిరం నిర్వహించడం నిజంగా అభినందనీయమన్నారు. రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడమేనని చెప్పారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నామమాత్రపు ధరకు రక్తం అవసరమైన వారికి అందచేస్తారని చెప్పారు.

రిటైర్డ్ పోలీస్ డీసీపీ టి.హరికృష్ణ మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేశానని, ఇప్పుడు రిటైర్డ్ అయి లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు మరింతగా చేరువ అయ్యి సమాజానికి సేవ చేస్తున్నానని చెప్పారు. ప్రజలకు నేరుగా సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉందన్నారు. వరుణ్ మోటార్స్ ప్రతి సంవత్సరం రక్తదానం శిబిరాన్ని నిర్వహించడం, ఈ కార్యక్రమంలో తమ సంస్థ సభ్యులు కూడా ఉత్సాహంగా పాల్గొంటున్నారని చెప్పారు. లయన్స్ జోన్ చైర్ పర్సన్ జాస్తి వెంకటేశ్వర్ రావు ఈ కార్యక్రమాన్ని జయప్రదం గా జరగటానికి ముఖ్య



కారకులు క్లబ్ విజయవాడ జూబ్లి హరిత అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీనివాస ప్రసాద్, కార్యదర్శి యోగా గురువు అంకాల సత్యనారాయణ, కే సాయి బాబా, ఏ గిరి కుమార్ మరియు లయన్స్ క్లబ్ స్థానిక అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీధర్, కార్యదర్శి సి.నాగభూషణంతో పాటుగా లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. అవయవ దానం, క్యాన్సర్ అవేర్‌ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వ వంద రోజుల పాలన పట్ల
# అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి





**పాలకొల్లు, సెప్టెంబర్ 20, మనం ప్రతినిధి :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ వందరోజుల పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తితో ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు. పాలకొల్లు బంగారు వారి చెరువుగట్టు ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజలకు మంచి పాలన అందుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కలయికతో రాష్ట్రం మంచి ప్రభుత్వంగా ప్రజల్లో ఉందని అంగర వ్యక్తం చేశారు. పాలకొల్లు నియోజకవర్గంలో వందరోజు పాలనలో మంత్రి నిమ్మల రామానాయుడు కృషి అభినందనీ

## మాజీ ఎమ్మెల్సీ అంగర

యమన్నారు. వరద సమయంలో ముంపు గురైన గ్రామాల్లో బాధిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులతో పాటు పశువులకు దాణా ను ఉచితంగా అందించారని చెప్పుకొచ్చారు. ఇటువంటి మంచి నాయకుడు మన నియోజకవర్గంలో ఉండడం ప్రజల అదృష్టమని అంగర తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి బాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు జీవీ, మహమ్మద్ జానీ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కర్నేన గౌర్నాయుడు, రాష్ట్ర మహిళా టిడిపి ఉపాధ్యక్షురాలు కరీంనగర్ రోజారమణి, పొట్నూరు శ్రీనివాస్ మీసాల రామచంద్రరావు బోనం మునసబు, బిజెపి పట్టణ అధ్యక్షులు జక్కంపూడి కుమార్, జనసేన బోనం నరసయ్య, జనసేన పట్టణ కార్యదర్శి కొమ్ములు దినేష్, విన్నకోట గోపి, పినిశెట్టి శ్రీనివాస్, మై గాపులు పద్మజ, టిడిపి పట్టణ కార్యదర్శి పెండ్యాల భవాని, మద్యమహాలక్ష్మి మల్లంపల్లి పకీర్ బాబు, బిరుదు కోట సోమశేఖర్, బుగ్గే ఆనంద్, జనగం సత్య శ్రీనివాస్, పిసిని రాము మీసాల నారాయణ పుట్నూరి వెంకట రమేష్ కొల్లు పవన్, ముప్పిరి సత్యనారాయణ కురివిడి రామలింగేశ్వరరావు, ధనాను శ్రీరామ్ మూర్తి తెల్లనాకుల కోటేశ్వరరావు కోరుకొండ సుబ్బారావు పడకలపల్లి కృష్ణమోహన్ రాచపూడి వెంకట సత్యనారాయణ వరద శేషు, కొండ్రెడ్డి సూరిబాబు వాకా శ్రీనివాస్ తెలగంచితే ఏసు ప్రభాకర్ మరియు కమిషనర్, టిపిఓ వీర బ్రహ్మం, ఏఈ సాంబశివరావు, ఎం ఈ రాజ్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 50 మంది విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు పంపిణీ



**తాళ్లపూడి, 20 సెప్టెంబర్ (మనం న్యూస్) :** ఆర్టీసీ నిబంధనల మేరకు; ఈ ఏడాది బస్ పాస్‌ల జారీ అభ్యంతరాలు ఎదురవ్వడంతో పిల్లలకి ఉచితం బస్ పాస్‌లను ఇప్పించేందుకు మండల ఏ.ఎస్.ఓ జోడల వెంకట్ ముందుకు వచ్చి ఉదారత చాటుకున్నారు. 50 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా బస్ పాస్ లు అందించారు. ఈ కార్యక్రమంలో; హైస్కూల్ బోధనా సిబ్బంది దుర్గా భవాని, శ్రీనివాస్, భరత్ రాజ్, ఏ.పి.ఎస్.ఆర్టిసి సిబ్బంది శ్రీనివాసరావు, సూర్య చంద్రరావు, హైస్కూల్ ఎస్.ఎం.సి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దిగమర్రు వీఆర్ఓ బల్ల రాజు మృతి



**పాలకొల్లు, సెప్టెంబర్ 20, మనం ప్రతినిధి :** పాలకొల్లు మండలం దిగుమరు గ్రామ వీఆర్ఓ బల్ల రాజు (45)శుక్రవారం మృతి చెందారు. ఆయనకు భార్య ముగ్గురు కుమారులు కలరు. పోడూరు మండలం వేడంగి గ్రామానికి చెందిన రాజు కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకున్నట్లు సమాచారం. ఆయన మృతదేహాన్ని పాలకొల్లు, పోడూరు మండలాల వీఆర్వోలు సందర్శించి నివాళులర్పించారు. రాజు మృతి పట్ల పాలకొల్లు మండల తాసిల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్, సిబ్బంది సంతాపం తెలిపారు.

# నేషనల్ కరాటే పోటీలలో సన్ లైట్ స్కూల్ విద్యార్థులకు పథకాలు




**తాళ్లపూడి, 20 సెప్టెంబర్ (మనం న్యూస్) :** ఏలూరులోని సిఆర్ రెడ్డి క్యాంపస్ లో జరిగిన నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో అన్నదేవరపేట గ్రామముకు చెందిన సన్ లైట్ యూపీ స్కూల్ విద్యార్థులు పాల్గొని బంగారు పతకాలు సాధించారని కరస్పాండెంట్ సిద్దు తెలిపారు. ఈ పోటీలకు సుమారు 12 రాష్ట్రాల నుండి 400 మంది విద్యార్థులు పాల్గొనగా సన్లైట్ స్కూల్ నుండి అండర్ 14 విభాగంలో పదిమంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్కే దఫిక్, జి వర్షిత్ బంగారు పథకాలు సాధించగా ఎస్ కే గాలిబ్, జై చైతన్య, కే సుశాంత్, వర్షిని రజిత పథకాలు సాధించారు. విజేతలను స్కూల్ కరెస్పాండెంట్ సిద్దు కరాటే టీచర్ రాధా ఉపాధ్యాయులు అభినందించారు.

# అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పోషకాహార మహోత్సవాలు




**మైలవరం, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** మైలవరం పరిధిలోగల పుల్లూరు సెక్టార్ నందు లక్ష్మీనరసాపురం అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పోషకాహార మహోత్సవాలు ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో (ఐసిడిఎస్ సూపర్వైజర్) శ్రీలక్ష్మి పోషకాహారం దాని అవశ్యకత, వెయ్యి రోజులు కేర్ గురించి తెలియజేసారు. విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ సంస్థ తరపు నుండి కే శిరీష ప్రోగ్రాం అసోసియేట్ మాట్లాడుతూ రక్తహీనత నివారణ గురించి, తల్లులకు వివరించడమైంది. ఎంఎల్పిహెచ్ పి ప్రియాంక పోషకాహారం, ఆరోగ్యం పై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించడం అయినది. విసిఎఫ్ సంస్థ తరపునుండి వి భూలక్ష్మి పోషక విలువలు గురించి వంట చేసేటప్పుడు తీసుకోవనే జాగ్రత్తలు గురించి తెలియజేశారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించడం అయింది. తల్లులకు పోషకాహారం పై వంటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం అయింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వనజాక్షి, అంగన్వాడీ కార్యకర్తలు, పోషణ సఖి టీం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు లక్ష ముప్పై ఏడు వేలు విరాళం



**తాళ్లపూడి, 20 సెప్టెంబర్ (మనం న్యూస్) :** కొవ్వూరు నియోజక వర్గ టీడీపీ ప్రముఖులు పెండ్యాల అచ్చిబాబు ఆదేశాల మేరకు; తాళ్లపూడి మండలం పోచవరం పంచాయతీ పరిధి లోని పోచవరం, తుపాకుల గూడెం, రాగోలపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు చలపాటి ప్రకాష్ అద్వర్యం లో విజయవాడ వరద భాదితులకు లక్షా 37 వేల 516 రూపాలయాలను కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు అంద చేశారు. గ్రామం లో ని పలువురు ఎన్డీయే నాయకులు విరాళాలు అందచేసారని వారికి ధన్యవాదాలని ప్రకాష్ తెలిపారు. ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ అద్వర్యం లో ఎమ్మెల్యేని కలిసి ఈ మొత్తాన్ని చెక్ రూపం లో అందచేశారు. గ్రామానికి చెందిన కాకర్ల సురేష్, అనపర్తి క్రీష్ణయ్య, మందపాటి రాజశేఖర్, కె.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం రైతు గురువు సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యే కామినేనికి 20 వేలు అందజేత



**ముదినేపల్లి, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముదినేపల్లి మండలం వడాలి గ్రామానికి చెందిన రైతు గురువు సుబ్రహ్మణ్యం వారి కుమారులు అప్పాజి, రాంబాబు, మల్లేశ్వరరావులు రూ 20 వేలు నగదును టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని మాట్లాడుతూ రైతులు కష్టాల్లో ఉన్నప్పటికీ వరద బాధితుల సహాయార్థం ఈ విధంగా నగదు అందజేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి రైతు నాయకులు పోసిన పాండురంగారావు, చిలకలపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం



**ముదినేపల్లి, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** ఎన్డీఏ ప్రభుత్వం 100 రోజులు పాలనను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వందరోజుల మంచి ప్రభుత్వం ఉత్సవాలను ముదినేపల్లి మండలంలోని వడాలి గ్రామంలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేసిన పనులను ఇంటింటికి వెళ్లి కరపత్రాలను ఇచ్చి వాల్ స్టిక్కర్లను అంటించి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కె.సంగమయ్య, కట్టా కోటయ్య, గురువు సుబ్రమణ్యం, మట్టా మల్లేశ్వరరావు, భోజనపు గణేష్, రాజులపాటి మహంకాళి, కట్టా రామయ్య, నక్క పోలయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డబ్ల్యూఎఫ్-సి510 ట్రూలీ వైర్‌లెస్ ఇయర్‌బడ్స్‌ను విడుదల చేసిన సోనీ ఇండియా



**గాంధీనగర్, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** కాంపాక్ట్ డిజైన్‌లో సోనీ యొక్క ప్రఖ్యాత నాణ్యమైన ధ్వనిని అందిస్తూ, డబ్ల్యూఎఫ్-సి510 ట్రూలీ వైర్‌లెస్ ఇయర్‌బడ్‌లను సోనీ ఇండియా విడుదల చేసింది. ఈ ఇయర్‌బడ్‌లు సరసమైన ధరలో మెరుగైన ఫీచర్‌లతో పాటు శక్తివంతమైన బ్యాటరీ జీవితాన్ని, సౌకర్యవంతమైన డిజైన్‌ను కలిగి, నీలం, పసుపు, నలుపు, తెలుపు రంగుల్లో లభిస్తాయి. ప్రత్యేక లాంచ్ ఆఫర్‌గా, సోనీ రూ. 1,000ల అదనపు క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను అందిస్తోంది. అక్టోబర్ 31 వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఛానెల్‌లలో ఎంపిక చేసిన క్రెడిట్ కార్డ్‌ల ద్వారా డబ్ల్యూఎఫ్-సి510 ఇయర్‌బడ్‌లపై రూ. 3,990 ధరలో దీనిని పొందవచ్చు.

## తిరుపతిలో ఈ నెల 27,28,29 తేదీలలో అనేస్తేసియా వైద్యుల రాష్ట్ర సదస్సు



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** ఈ నెల 27,28,29, తేదీలలో తిరుపతి శ్రీ కన్వెన్షన్ సెంటర్లో ఆంధ్ర ప్రదేశ్ ఎనస్థిషియ వైద్యుల రాష్ట్ర స్థాయి 33 వ వార్షిక సదస్సు నిర్వహించనున్నట్లు ఎనస్తిషియా వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ 27 వ తేదీన వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని, 28, 29 తేదీలలో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ చైర్మన్‌గా డాక్టర్ కె.రాధ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ కె ప్రదీప్ కుమార్, డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు లు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 1000 మందికి పైగా వైద్యులు, ఎనస్థిషియా పిజి విద్యార్థులు పాల్గొంటారని డాక్టర్ ఉప్పులేటి తెలిపారు. 100 మందికి పైగా జాతీయ అంతర్జాతీయ ఫాకల్టీ మెంబర్స్ హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఐ ఎస్ ఏ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ జె వి దేవిక, నేషనల్ సెక్రెటరీ జనరల్ ఎస్.ఎస్ బజ్వ, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గణేష్ ప్రభు, ప్రెసిడెంట్ ఎలక్ట్ డాక్టర్ జె వి దివేషియా, ఐ ఆర్ సి ఎఫ్ చైర్మన్ డాక్టర్ చక్రరావు, అకాడమిక్ చైర్మన్ డాక్టర్ భీమేశ్వర్, ఫాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ కామేశ్వరరావు, కుచెలబాబు, డాక్టర్ కిరణ్ బాలా వెంకట్ తదితరులు హాజరౌతారని స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ యర్రంశెట్టి అచ్యుత రామయ్య తెలిపారు.

# వంక పెట్టలేని వందరోజుల పాలన ఇది మంచి ప్రభుత్వం-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**జగ్గంపేట/కిర్లంపూడి, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం, కిర్లంపూడి లో గల సత్యదేవ కళ్యాణమండపం లో ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమాన్ని మండలంలోని అన్ని శాఖల అధికారులు కలిసి జగపతినగరం పంచాయతీ పరిధిలోని కిర్లంపూడి, జగపతినగరం, చిల్లంగి గ్రామాలకు సంబంధించి ఏర్పాటు చేసిన కార్యక్రమం ప్రజల నుంచి సమస్యల వినతుల స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు మంచి పరిపాలన అందించి మంచి అనిపించుకుంటుందని జనసేన, టిడిపి, బిజెపి కలిసి ఈ జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాయని గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి మీ సమస్యలు ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగపతినగరం గ్రామపంచాయతీ పరిధి లో చిల్లంగి, జగపతినగరం, కిర్లంపూడి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజల యొక్క ప్రజా సమస్యల వినతులు స్వీకరిస్తారన్నారు. సమర్థవంతమైన పాలకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో వంద రోజుల సుపరిపాలన పూర్తిచేసుకుని ప్రజల నుంచి అభినందనలు అందుకుంటున్నారని అన్నారు. ముఖ్యంగా వంద రోజుల పరిపాలనలో 15 రోజులు వరదల బీభత్సంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని కానీ ప్రభుత్వం ముంపు ప్రజలను, రైతులను ఆదుకోవడంలో ముందు ఉందని చంద్రబాబు ప్రజలను ఓ తండ్రి లాగా కాపాడారన్నారు. అదేవిధంగా పింఛన్లు ఒకే సారీ వెయ్యి రూపాయలు పెంచి ఒకటో తారీఖున సచివాలయ సిబ్బందితో అందించడం, నిరుద్యోగ యువత కు అండగా మెగా డీఎస్సీ ద్వారా 16 వేల 437 ఉపాధ్యాయ ఉద్యోగ పోస్టులు భర్తీ చేయడం, ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్న కాంటీన్ లు ఏర్పాటుచేసి 5 రూపాయలకే భోజనం అందించడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం, వంటి పనులు చేసి ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు మెచ్చుకుంటున్నారని అదేవిధంగా గత 2014 నుండి 19 వరకు ఆగిపోయిన హౌసింగ్ లోన్స్ మళ్లీ ఇప్పుడు ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా ఆడబిడ్డలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం తొందరలోనే నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. మీ అందరి సహకారంతో మీ అందరి ఆశీస్సులతో ఈ ప్రభుత్వం 100 రోజులు ఈ విధంగా మంచి ప్రభుత్వాన్ని పెంచుకుందో అదే విధంగా 5 సంవత్సరాలు మంచి ప్రభుత్వంగా ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, చదరం చంటిబాబు, సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, తూము కుమార్, కుర్ల చినబాబు, కాళ్ల వెంకటేష్, గండే కాశి కిర్లంపూడి ఎమ్మార్వో, ఎండిఓ, ఎస్సై, తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి పాలనలో పిఠాపురానికి ఏమీ చేయలేదు


◆ పిఠాపురంలో ఏ మార్పు రాలేదు
◆ మన ఊరు మన బాధ్యత సంస్థ అధ్యక్షులు కొండేపూడి శంకర్రావు



**గొల్లప్రోలు, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు గడుస్తున్నా... పిఠాపురంలో ఏం మార్పు రాలేదని, మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కొండేపూడి శంకర్రావు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. మన రాష్ట్రంలో "కూటమి ప్రభుత్వం" ఏర్పడి వంద రోజులు గడిచాయి. రాష్ట్రంలో ఎన్నో మార్పులు, పాలనలో ప్రక్షాళనలతో కలసికట్టుగా ముందుకు వెళుతున్న కూటమి సభ్యులకు, అధికారులకు ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. అయితే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ఇంకా మార్పులు, చేర్పులు ప్రారంభం కాలేదని, ముఖ్యంగా నియోజకవర్గ కార్యాలయం ప్రజలకు అందుబాటులో లేకపోవడం వలన, అవసరానికి పనులు నిమిత్తం వచ్చిన ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. నియోజకవర్గంలో గల సమస్యలను గుర్తించే కార్యకర్తలు లేకపోవడం, గుర్తించి తెలియచేసినా పట్టించుకొనే అవగాహన లేకపోవడం, అధికారులకు దిశా నిర్దేశం చేసే సమీక్షలు నిర్వహించకపోవడం వలన అధికారుల అలసత్వం వలన నియోజకవర్గంలో ఈ వంద రోజులలో ఏ విధమైన మార్పులు రాలేదన్నారు. వలస వాదులు, భజన పరులు ముఠా తగాదాలతో జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గంలో కొట్టుమిట్టాడుతుంది. ఇలాంటి పరిస్థితులలో పాలనలోనూ, పార్టీ ప్రక్షాళన లోనూ అత్యంత శ్రద్ధ వహిస్తారని, మిమ్ములను నమ్మి నియోజకవర్గం అభివృద్ధి ఆశించి ఓటు వేసిన ప్రజల నమ్మకాన్ని నిలపడానికి మీరు పటిష్టమైన చర్యలు చేపట్టగలరని పిఠాపురం నియోజకవర్గం ప్రజల తరపున ఆశిస్తున్నామన్నారు.

# పంట నష్టం జాబితాలో రైతులకు న్యాయం చేయాలని రైతుల డిమాండ్

◆ అనర్హులకు పంటనష్టం జాబితాలో అగ్రతాంబూలం ◆ నష్టపోయిన రైతులకు మొండిచేయి చూపించారని రైతుల ఆగ్రహం..







**పోలవరం, మనం న్యూస్ సెప్టెంబర్ 20 :** పోలవరం లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మునిగిపోయిన పంట నష్టం జాబితాలో అధికారులు రైతుల్ని మోసం చేశారని, మీరే న్యాయం చేయాలంటూ శుక్రవారం పోలవరం తహసిల్దార్ కార్యాలయం వద్దకు సుమారు 50 మంది రైతులు వెళ్లి తహసిల్దార్ సాయిరాజుకు తమ గోడను వినిపించారు. ఈ సందర్భంగా రైతులు; మాట్లాడుతూ అధిక వర్షాలవల్ల వరద ముంపుకు గురైన పంట పొలాలు వివరాలు లెక్కించే;విషయంలో అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించారని అన్నారు. గ్రామాన్ని ఆనుకుని ఉన్న పంట పొలాలు, గొడ్ల చావడలు, లాంటివాటికి జాబితాలో పేర్లు నమోదు చేశారని, నిజంగా పాడైన పంట రైతుల వివరాలు మాత్రం జాబితాలో పొందుపరచలేదన్నారు.

5 ఎకరాల పంట పాడైన వారికి 50 సెంట్లు మాత్రమే నష్టపరిహారం రాశా రని, తమకు అనుకూలమైన వారికి పంట పాడవకపో యినా పూర్తి నష్ట పరిహారాలు రాశారని వాటికి; సంబంధించిన వివరాలు వారి వెల్లడించిన జాబితాలోనే ఉన్నాయని చెప్పారు. ఈ విషయంపై వ్యవసాయ శాఖ; అధికారిని అడగక జాబితాలో పంటలు పాడైన రైతులు అందరివి పేర్లు వస్తాయని చెప్పి ఎవరు పేర్లు పెట్టకుండా జాబితా మాత్రం రైతు సేవ కేంద్రం వద్ద పెట్టారని చెప్పారు. ఈ విషయం పై; తహసిల్దార్ రైతులతో మాట్లాడుతూ రైతుల విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా ఉందని; ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రాథమిక నివేదిక; తయారుచేసి ఇమ్మన్నారని, నివేదిక త్వరగతిన ఇచ్చే క్రమంలో చిన్న చిన్న పొరపాట్లు జరుగు ఉండొచ్చని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన జాబితాను సోషల్ ఆడిట్ చేసి పబ్లికేషన్ చేయాలని చెప్పారన్నారు. అందులో ఉన్న అభ్యంతరాలు, అవకతవకలు ఏమైనా ఉంటే రైతులు గుర్తించి తమకు తెలియపరచాలని తెలిపారు. వీటిపై పూర్తి విచారణ చేయిస్తానని, అనర్హల పేర్లు ఉంటే తొలగిస్తామని, అర్హులను మాత్రం జాబితాలో పొందుపరుస్థామని తెలిపారు.

ఎకరం ఉన్న వారికి అర ఎకరం మాత్రం పంట నష్టం వ్రాస్తే వేరే అధికారులతో విచారణ చేయించి వారికి నష్టం కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

ఈ విచారణ పూర్తి అయినా తర్వాతనే జాబితాను ఉన్నతాదికారులకు పంపించడం జరుగుతుం దని తాసిల్దార్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో రైతులు మిరియాల ఆంజనేయులు, గొంతి శివ, కోడి పోసి, బదిరెడ్డి వెంకన్న దొర, జల్లేపల్లి వేంకటేశ్వరావు, కరిబండి వెంకట్రావు, కుడిదాల విజయ రత్నం, కుడిదాల దేవిడ్ రాజు, నల్లా బాబీ, దాసరి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ శక్తితో సామ్‌సంగ్ ఇండియా బిగ్ టీవీ ఫెస్టివల్




**గాంధీనగర్, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** ఈ పండుగ సీజన్‌ను తమ;'బిగ్ టీవీ ఫెస్టివల్';ప్రమోషన్‌తో మరింత ఆనందదాయకంగా మార్చడానికి సామ్‌సంగ్ సిద్ధంగా ఉంది. నియో క్యుఎల్ఈడి 8కె, నియో క్యుఎల్ఈడి 4కె, ఓఎల్ఈడి, క్రిస్టల్;4కె యుహెచ్ డి టీవీల వంటి ప్రీమియం;ఏఐ ఆధారిత పెద్ద స్క్రీన్ టెలివిజన్లపై సాటిలేని డీల్‌లను అందిస్తూ, పరిమిత వ్యవధి ఆఫర్‌లను ఈ నెల;14;నుండి నవంబర్;10 వరకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందులో భాగంగా, ఉత్తేజకరమైన ఉచితాలు, క్యాష్‌బ్యాక్‌ను అందిస్తాయి. వీటితో పాటుగా మూడు సంవత్సరాల వారంటీ, ప్రత్యేక ఈఎంఐ ఆఫర్‌లను సైతం అందిస్తుంది.

# అక్టోబర్ 10న అమరావతికి గో ధ్వజ స్థాపన భారత యాత్ర




**గాంధీనగర్, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** అక్టోబర్ 10వ తేదీన అమరావతికి గో ధ్వజ స్థాపన భారత్ యాత్ర జరుగుతుందని బ్రహ్మచారి అఖిలేష్ కృష్ణా జి, శ్రీ వికాస్ పాట్నాజీ అన్నారు. శుక్రవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరావతి లోగో ధ్వజాన్ని స్థాపించి, గో మాతను జాతీయ మాతగా ప్రకటించేందుకు శంకరాచార్య అవిముక్తేశ్వరానంద్ జీ. హాజరవుతారన్నారు. గోవును ఒక ప్రాణిగా కాకుండా తల్లిగా గౌరవిస్తారు, ఇది సనాతన హిందువుల పవిత్ర మైన విశ్వాసం, ఆధ్యాత్మికత. ఈ ఆధ్యాత్మిక విశ్వాసాన్ని నిలబెట్టేందుకు రాజ్యాంగం చట్టాలలో గోవును రాష్ట్ర జాబితా నుండి కేంద్ర జాబితాకు మార్చి, గౌమాతకు జాతీయ మాతగా గౌరవం ఇవ్వడం, గో హత్యను నిలిపివేసి భారతదేశాన్ని నిర్మించేందుకు గో ప్రతిష్ఠా ఆందోళన దేశవ్యాప్తంగా నడుపబడుతోందన్నారు. ఈ తరహా ఆందోళనల సరసన గౌమాతకు జాతీయ మాత గౌరవం అందజేయడం మరియు గో హత్యను నిలిపి వేయడం కోసం పూజ్య గోపాల్ మణి జీ నాయకత్వంలో ఈ గో ప్రతిష్ఠా ఆందోళన దేశమంతటా కొనసాగుతోందన్నారు. ఈ పవిత్ర కార్యక్రమానికి దేశంలోని నాలుగు పీఠాల జగద్గురువుల ఆశీర్వాదం ఉందన్నారు. అవిముక్తేశ్వరా నంద్ జీ 14 మార్చి నుండి 28 మార్చి 2024 వరకు గోవర్ధన్ నుండి డిల్లీ వరకు పాదయాత్ర చేశారు. పూజ్య శంకరాచార్య అవిముక్తేశ్వరానంద్ జి నేతృత్వంలో గో ప్రతిష్ఠా యాత్ర 22 సెప్టెంబర్ నుండి 26 అక్టోబర్ వరకు జరుగుతుందని చెప్పారు. ఇందులో భారతదేశం లోని 37 రాష్ట్రాల రాజధానుల్లో గో ధ్వజాన్ని ప్రతిష్ఠించబడు తుంది. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శంకరా చార్య స్వాగత కమిటీ ఛైర్మన్ శ్రీ వేమూరి ఆనంద్ సూర్య, సమన్వయకర్తలు అయిన గార్లపాటి విజయ కుమార్ వారణాశి దుర్గా సారది నదిరాజ్ ప్రకాష్, తడకపల్లి రావింద్రనాద్, తాడేపల్లి సూర్యనారాయణ, కుందేటి సుబ్రహమణ్యం బొగ్గారపు వెంకట కోటేశ్వర రావు, కుప్పా సత్యనారాయణ, శ్రీమతి కృష్ణ కుమారి, పాములపాటి అశోక్, కుందేటి లక్ష్మి నారాయణ, వల్లభనేని ఆమె కిరణ్ అందుకూరి శ్రీమన్నారాయణ బులుసు ఏ వి యస్ శర్మ భామిదిపల్లి రమణ మూర్తి ద్వారా నిర్వహించబడుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పూజ్య శంకరాచార్య అవిముక్తేశ్వరానంద్ జీ 10న మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు గో ధ్వజాన్ని ప్రతిష్ఠించి గో మహాసభను ఉద్దేశించి ప్రసంగిస్తారని చెప్పారు.

# ఆక్రమణ షెడ్లను తొలగించిన ఎండోమెంట్ అధికారులు






**కె.గంగవరం, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** కె.గంగవరం మండలం కోటిపల్లి శ్రీ చాయ సోమేశ్వర స్వామి వారి దేవస్థానానికి చెందిన చెరువు గట్టుమీద అక్రమంగా ఉన్న మూడు షెడ్లను ఉన్నతాధికారుల ఆదేశాలతో ఎండోమెంట్ అధికారులు తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య జేసిబి సహాయంతో అక్రమాలను తొలగింపు చేశారు. అక్కడ నివాసం ఉంటున్న ఓలేటి లక్ష్మి మాకు ఎటువంటి నోటీసులు పంపించకుండా తెల్లవారుజామున 5 గంటలకు పడుకున్న మా ఇద్దరు పిల్లలను బయటకు లాక్కుని వచ్చి షెడ్యూల్ తొలగించారు. దేవస్థానం పరిధిలో ఆశ్రమంలో ఉన్నవి అన్ని వదిలేసి మా మీద కక్షపూరితతో మా ఇంటిని తొలగించారని వాపోయింది. మాకు ఎక్కడైనా నివాసం ఇప్పించి మా మా షెడ్డు ని తొలగించాలని తెలిపారు. కానీ మమ్మల్ని రోడ్డు మీద పడేసి షెడ్యూల్ కూలగొట్టారని తెలిపారు. ఆలయ ఈవో మాట్లాడుతూ శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి దేవస్థానం చెందిన చెరువుకు దక్షిణం వైపు ఆక్రమంలో ఉన్న మూడు షెడ్యూల్ తొలగించాము ఇంకా చాలా అక్రమంలో ఉన్నాయి అవి కూడా తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డిఎస్పి, సి ఐ అశోక్ కుమార్, ఎస్సై జానీ భాష, సిబ్బంది, ఎండోమెంట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రతను నాశనం చేసిన మూర్ఖుడు జగన్ - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రజా ప్రభుత్వం ఏర్పడి 100 రోజులైన సందర్భంలో వారం రోజులు పాటు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామి వెలసిన తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడలేని మూర్ఖుడని హిందువులు ఏ కార్యక్రమం చేసిన భార్యాభర్తల కలిసి చేయటం జరుగుతుందని కానీ తిరుమల బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు జగన్ రెడ్డి ఒక్కరే పట్టుబట్టలు సమర్పించే వారిని అక్కడే సగం పవిత్రతను దెబ్బతీసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈరోజు దేవుడు ఉన్నాడు అనడానికి నిదర్శనం ఇర్రిపాక శివాలయం వద్ద జరిగిన సంఘటనని రుజువు చేస్తుందని నిలువెత్తు నీళ్లలో ఏలేరు నది ప్రవహించిన 12 జ్యోతిర్లింగాలు పక్కనే 12 అడుగులు కోతకు గట్టు గురైన ఎక్కడ జ్యోతిర్లింగాలు చిక్కు చేదరలేదని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ లు అన్యమతస్తులను ఏర్పాటుచేసి తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల మనోభావాలను దెబ్బతీశాడని అన్నారు. తిరుమలలో లడ్డు ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వును కలిపి ప్రసాదం తయారు చేస్తున్నారని చంద్రబాబు అన్ని రిపోర్టులు తెచ్చుకునే తిరుమల లడ్డు అపవిత్రతకు గురైందని తెలియజేయడం జరిగిందని దీనిపై కూడా వైసిపి కోర్టు కెళ్లడం సిగ్గు చేటు అని జ్యోతుల నెహ్రూ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఇర్రిపాక గ్రామ టిడిపి అధ్యక్షులు జ్యోతుల నాగబాబు, కొత్తూరు గ్రామ టిడిపి అధ్యక్షులు చింతల కన్నారావు, పోసి బాబు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ దక్షిణ ఎసిపిగా బాధ్యతలు తీసుకున్న ఉడతా బంగారు రాజు



**విజయవాడ, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** విజయవాడ దక్షిణ ప్రాంత ఎసిపిగా ఉడతా బంగారు రాజు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు అవినీతి నిరోధక శాఖలో డిఎస్పిగా పనిచేసిన బంగారు రాజును ప్రభుత్వం ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా విజయవాడ కమీషనరేట్‌కు బదిలీ చేసింది. వివాదారహితంగా, స్నేహపూర్వకంగా, నిష్పక్షపాతంగా, పనిచేసే రాజుకు ప్రతీ చోటా బాధితులకు న్యాయం చేస్తారని, ప్రతి ఫిర్యాదుకు రసీదు ఇస్తారన్న పేరుంది. నగరంలో అత్యంత కీలకంగా, విఐపిల నివాస ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన ఈ ఏరియాల కృష్ణ లంక, సూర్యారావుపేట, గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉంది. సర్వీసు తొలి రోజుల్లో పెనమలూరు, సింగ్ నగర్, సూర్యారావు పేట, కృష్ణా లంక, కొత్తపేట, ఇబ్రహింపట్నంలలో ఎస్ఐగా , నగరంలో ట్రాఫిక్ ఎస్ ఐ గా బాధ్యతలు నిర్వహించారు. స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్, ఇమ్మిగ్రేషన్, పోలీసు శిక్షణ కళాశాల లలో పనిచేసి పదోన్నతిపై ఏలూరు సిఐగా వెళ్లారు. మైలవరం, విజయవాడ రైల్వే స్టేషన్ లలో సిఐగా పనిచేస్తూ మరో సారి పదోన్నతిపై ఎసిబిలో డిఎస్పిగా విధులు నిర్వహించారు. స్పెషల్ బ్రాంచ్ ఎస్ ఐగా తొలి సైబర్ నేరస్తుడుగా ప్రసిద్ధి నొందిన కోలా కృష్ణ మోహన్ కేసును ఒక కొలిక్కి తెచ్చారు. ఏలూరు సిఐ గా వున్నప్పుడు జరిగిన 3 హత్య కేసులలో నిందితులకు జీవిత ఖైదు పడేలా చేసారు. రైల్వే సిఐగా రూ.70 లక్షల విలువైన బంగారం రికవరీ చేసి డిజిపి నుండి రివార్డులు అందుకున్నారు. మైలవరం సిఐగా ఉత్తమ ఇన్స్ స్పెక్టర్ అవార్డు తీసుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తన జోన్ పరిధిలోని సిబ్బందితో మాట్లాడుతూ యువత, విద్యార్ధుల మంచి భవిష్యత్తుకు బాటలు వేస్తూ వారు గంజాయి, మత్తు పదార్ధాలకు అలవాటు పడకుండా చూడాలన్నారు. రౌడీ కార్యకలాపాలు మానుకోలేని వారిని కౌన్సిలింగ్ ద్వారా మార్చడం తన ముఖ్య విధిగా భావిస్తున్నానని, అందుకు సిబ్బంది సహకరించాలని కోరారు.

# ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ నుంచి మాన్యుఫ్యాక్చరింగ్ ఫండ్ విడుదల




**గాంధీనగర్, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** భారతదేశంలోని పురాతన ఫండ్ హౌస్‌లలో ఒకటైన ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్, తయారీ థీమ్‌ను అనుసరించి ఓపెన్ ఎండ్ ఈక్విటీ స్కీమ్ అయిన ఎల్ఐసి ఎంఎఫ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫండ్‌ను విడుదల చేసింది. స్కీమ్ యొక్క;ఎన్ఎఫ్ఓ ఈ నెల 20 నుండి సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడింది. అక్టోబర్ 4వ తేదీ వరకు తెరిచి ఉంటుంది. స్కీమ్ కింద ఉన్న యూనిట్లు;అక్టోబర్ 11న కేటాయించబడతాయి. ఈ పథకాన్ని యోగేష్ పాటిల్, మహేష్ బింద్రే నిర్వహించనున్నారు. ఈ పథకం నిఫ్టీ ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ ఇండెక్స్ (టోటల్ రిటర్న్ ఇండెక్స్)కి బెంచ్ మార్క్ చేయబడుతుంది.

# ఇది మంచి ప్రభుత్వం- తంగిరాల సౌమ్య...



**కంచికచర్ల, మనం న్యూస్ సెప్టెంబర్ 20 :** కంచికచర్ల మండలం బత్తినపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించిన నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల ముఖంలో చిరునవ్వు చూస్తున్నాం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ ప్రారంభం చేసి ఎంతో మంది ఆకలిని తీర్చారు.ల్యాండ్ యాక్ట్ రద్దు మీ భూములను కాపాడిన ప్రభుత్వం మాది.ఈ సంవత్సరంలో బత్తినపాడు రోడ్డు పూర్తి చేసి గ్రామ ప్రజలు అందిస్తాము.మహాత్మా గాంధీ ఉపాధి పథకం కింద బత్తినపాడు గ్రామంలో ఎన్నో పనులకు శ్రీకారం చుట్టాలి.నీరు చెట్టు నిధులు మంజూరు చేశారు.అధికారులు అందరూ జాగ్రత్తగా ఉండాలి ప్రభుత్వం అందుకోవడానికి సిద్ధంగా ఉంది,వరద వలన ప్రతి ఒక్కరిని మీరు నమోదు చేయాలని అన్నారు తంగిరాల సౌమ్య.ఉచిత ఇసుక విధానం ప్రజలు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.నియోజకవర్గంలో ఉన్న రోడ్డులో గుంతలను పూడ్చి మా ప్రభుత్వం కొత్త రోడ్డుల నిర్మాణం చేపడతాం. వంద రోజుల్లో జరిగిన అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ అతికించడం జరుగుతుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల తహసిల్దార్, కంచికచర్ల మండల పరిషత్ అధికారులు మరియు కంచికచర్ల మండల ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు

# వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవం



**కాట్రేనికోన, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** కాట్రేనికోన గేట్ సెంటర్ నందు వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో నిర్వహించిన లడ్డూను వేలంపాటలో పిల్లి రాంబాబు 28 వేలకు, లింగోలు చిన్ని 16 వేలకు దక్కించుకున్నారు. గేటు సెంటర్, సుబ్రమణ్య స్వామి గుడి సమీపంలోని మండపాలలో స్వామివారి నిమజ్జనోత్సవం కార్యక్రమాలు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పురవీధులలో ఊరేగించారు చిన్నారుల కోలాటం ఆకట్టుకుంది మేళ తాళాలు సాంస్కృతిక కార్యక్రమాలతో స్వామి వారిని ఊరేగించి నిమజ్జనం చేశారు ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. గేటు సెంటర్ లో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా వర్తక సంఘ సభ్యులు ప్రముఖ పురోహితుడు ఆ కొండి శంకర శర్మను ఘనంగా సత్కరించారు.



# ఎన్.సి.సి ఆర్మీ వింగ్‌కు విద్యార్థినుల ఎంపిక



**మైలవరం సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.సి.సి ఆర్మీ వింగ్ సెలెక్షన్స్ నిర్వహించారు. దేహ దారుఢ్యం, ప్రతిభ ఆధారంగా కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న 35 మంది విద్యార్థినులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ బలంధర్ సింగ్ మాట్లాడుతూ ఎన్ సి సి విభాగం ద్వారా రక్షణ దళంలో మరియు దేశ సరిహద్దులలో పురషుల తో పాటు స్త్రీలకు కూడా మంచి అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవడానికి అవకాశం ఉందని, ఎన్‌సిసి ద్వారా మంచి క్రమశిక్షణ, నిబద్ధత మరియు నడత అలవడతాయని కావున ఎన్‌సిసి విభాగంలోకి ప్రతి ఒక్కరు చేరటానికి ముందుకు రావాలని, తద్వారా పొందే ఉపయోగాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ .కె.అప్పా రావు, ఆర్మీ ఆఫీసర్ సురేష్, జిసిఐ ఊర్మిళలు, కళాశాల ఎన్.సి.సి ఇన్ ఛార్జ్ ఆర్.పవిత్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును వైవి.సుబ్బారెడ్డి విమర్శించటం సిగ్గుచేటు

మారేపల్లి శ్రీనివాసాచార్యులు



**హనుమాన్ జంక్షన్: సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం అంటే భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారని అటువంటి పరమ పవిత్రమైన లడ్డు ప్రసాదాన్ని చేప నూనె పంది కొవ్వు కలిపిన నెయ్యి వాడి దుర్మార్గానికి పాల్పడ్డారని శ్రీమహావిష్ణు లోక కళ్యాణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, హనుమాన్ జంక్షన్ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు శ్రీమాన్ మారేపల్లి శ్రీనివాసాచార్యులు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కమిషన్ల కోసం కక్కుర్తి పడి నాసిరకం ముడి సరుకులతో జంతువుల వ్యర్థాల నుంచి తీసినటువంటి కొవ్వుతో కల్తీ చేసిన నెయ్యితో ప్రసాదాలు తయారు చేసి అపవిత్రం చేశారన్నారు.గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు తిరుమలలో ఎన్నో అపవిత్రమైన పనులు చేసి భక్తులను దారుణంగా మోసం చేసి తిరుమల ప్రతిష్ట దెబ్బతీశారన్నారు.

గత 5 సంవత్సరాల ప్రభుత్వ పాలన ప్రజలకు పీడకల అని అన్నారు. గతంలో చైర్మన్‌గా చేసిన వైవి సుబ్బారెడ్డి ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబుని విమర్శించటం సిగ్గుచేటన్నారు. వైవీ సుబ్బారెడ్డి, జగన్ రెడ్డి ఇద్దరూ స్వామి వారి భక్తులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ప్రభుతాన్ని కోరారు. శ్రీవారి భక్తుల మనోభావాలను గౌరవిస్తూ తిరుమల పవిత్రతను కాపాడటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. జగన్ రెడ్డికి దేవుడంటే భయం భక్తి లేవన్నారు ఏ రోజు తిరుమలకి తన భార్యతో వెళ్లిన సందర్భం లేదని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన జగన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశించిన పట్టించుకోని అధికారులు

- యదేచ్ఛగా పట్టణంలో తిరుగుతున్న ఆవులు
- ట్రాఫిక్ అంతరాయంతో ప్రజలకు ఇబ్బందులు





**పాలకొల్లు, సెప్టెంబర్ 20, మనం ప్రతినిధి :** స్థానిక పాలకొల్లు పట్టణంలో ఆవులు యదేచ్ఛగా పట్టణ పురవీధుల్లో తిరుగుతున్నాయి. ఎక్కడపడితే అక్కడ రోడ్డుకు అడ్డంగా పడుకోవడంతో ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుంది.

ఆవుల యజమానులు పట్టణంలోకి విచ్చ లవిడిగా ఆవులను వదిలివేసి సాయం త్రానికల్లా ఇంటికి అలవాటు చేసుకుని కొంచెం దాన పెట్టి, పాలు తీసుకుని తిరిగి పట్టణంలోకి వదిలేస్తున్నారు. ఆవుల యజమానులు స్వార్థంతో పట్టణంలో తిరుగుతున్న ఆవులు పట్టణ ప్రజలకు పలు ఇబ్బందులు కలిగిస్తున్నాయని విమర్శిస్తున్నారు. ఒక్కోసారి రోడ్డు పక్కన వాహనాల్లో పెట్టిన సరుకులను కూడా తినేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల అయితే పొడస్తాయనే భయాందోళన లకు గురి చేస్తున్నాయి అంటున్నారు.మరికొన్ని ఆవులు అయితే తగినంత ఆహారం దొరక్క, చెత్త చెదారం ప్లాస్టిక్ కవర్లో తినేసి అనారోగ్యం పాలవుతున్నాయి. ఆవులు యజమానులు పాలు తీసుకున్న తర్వాత వాటిని ఇంటి వద్దనే ఉంచుకుని, లేదా పశువుల సాలల్లో పెట్టుకుని పెంచుకోవాలి తప్ప పట్టణంలోకి వదిలేసి ప్రజలను ఇబ్బందులు పాలు చేయడమేంటని విమర్శిస్తున్నారు.

**జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేకాతర్ చేస్తున్న అధికారులు :**

పట్టణంలో ఆవులు తిరగకుండా ఆవులు యజమానులు పై చర్యలు తీసుకోవాలని, లేదంటే వాటిని బలవంతంగా బంధించి గోసాలకు పంపించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించిన, తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెళ్ళు వెతుతున్నాయి. అధికారులు ఆవులు యజమానులకు మైకు ద్వారా హెచ్చరికలుచేస వదిలేస్తున్నారు తప్ప కఠిన చర్యలు చేతల్లో చూపించడం లేదని విమర్శలు ఉన్నాయి. కావున ఇప్పటికైనా అధికారులు ఆవులను పట్టణంలోతిరుగనియ్యకుండా ఆవుల యజమానులు పై తగిన చర్యలు తీసుకోవాలని లేదంటే ఆవులను గోసాలకు తరలించాలి అని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# జగన్మోహన్ రెడ్డి వద్ద విలువలు విశ్వసనీయత లేవు

- ఆత్మాభిమానాన్ని చంపుకోలేక పార్టీ వీడుతున్న మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా
- తన వెంట వచ్చే వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని కార్యకర్తలకుహామీ





**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** నేను ఉన్నాను నేను చూస్తున్నాను అనే జగన్మోహన్ రెడ్డి వద్ద ఎమ్మెల్యేలు చెబితే విందామని ఎమ్మెల్యేలను కలుద్దామని లేదని ఆత్మ అభిమానం చంపుకొని ఇంకా ఆ పార్టీలో ఉండలేక పార్టీని వీడుతున్నానని పదవుల కోసం పార్టీ మారడం లేదని మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో తాను పార్టీని ఎందుకు వి డాలి అని ఎందుకు అనుకోవలసివచ్చింది అనే విషయాన్ని మాజీ ప్రభుత్వ విప్ సామినే ని ఉదయభాను కార్యకర్తలకు ,నేతలకు వివరించారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తోనే తన ప్రస్థానం మొదలైందని వైయస్ తనకు రాజకీయ బిక్ష పెట్టిన మహనీయుడని సామినేని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తో తన అనుబంధాన్ని గుర్తు చేసుకుని సామినేని గద్గత స్వరంతో వైయస్ రాజశేఖర్ రెడ్డి తో తన పరిచయాన్ని ప్రయాణాన్ని వివరించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తన పేరు పట్టు పట్టి ఎమ్మెల్యేగా ప్రకటించకపోతే తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చే వాడినే కాదని ఆయన నమ్మకాన్ని నిజం చేస్తూ అప్పుడుజిల్లాలో గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలలో తాను ఒకటినని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తో తన పరిచయం రాజకీయాలకు అతీతమైందని అన్నారు. రాజశేఖర్ రెడ్డి చనిపోయాక వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పెట్టాక అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఎంత ఒత్తిడీలు తెచ్చిన తాను జగన్మోహన్ రెడ్డి వెంట నడిచానని జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేశానని అన్నారు. 2019లో గెలిచినాక పార్టీలో తనకు సరైన గుర్తింపు లభిస్తుందని మంత్రి పదవి ఇస్తారని ఆశించినా అది నెరవేరలేదని అన్నారు. మంత్రి పదవి వస్తే పార్టీలో తగిన గుర్తింపు ప్రజాసేవ చేసే అవకాశం మరింతలభిస్తుందని తాను భావించానని రెండుసార్లు అవకాశం వచ్చిన తనకు తగిన గుర్తింపు రాలేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డిలో విశ్వసనీయత కొరబడిందని అధి కారంలోకి వచ్చాక తాను అధికారంలో లేనప్పుడు ఇబ్బంది పెట్టిన వాళ్లకి అధిక ప్రాధాన్యత ఇచ్చి వారి మాటకే విలువ ఇస్తున్నారని అన్నారు. ఒక ఎమ్మెల్యేగా అప్పటిముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి ఎందుకు అపాయింట్మెంట్ కోరిన రోజులు తరబడి ఎదురు చూడాల్సి వచ్చేదని అన్నారు. పట్టణంలో టిట్కో ఇల్లు తెలుగుదేశం హయాంలో 75% పూర్తయ్యాయని కేవలం 25% పూర్తిచేస్తే పట్టణంలో ప్రజల్లో విశ్వసనీహిత పెరుగుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఎన్నో మార్లు తీసుకువెళ్లి ప్రయత్నం చేసిన ఆయన పట్టించుకోలేదని అన్నారు. అదే గుడివాడ మచిలీపట్నంలో తిట్కో గృహాల శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేసిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చామని అన్నారు. టిట్కో ఇళ్ల విషయం ప్రజలు గడపగడపకు మీ ప్రభుత్వం సమయంలో ఇ ళ్లకు వెళితే ప్రజలు నిలదీశారని మున్సిపల్ ఎన్నికలలో ఆ ప్రభావం కనిపించిందని అన్నారు. అలానే నందిగామ జగ్గయ్యపేట నియోజకవర్గాలలో ఈనాం భూముల సమస్య ఉందని వేలాదిమంది ఇబ్బందులు పడుతున్నారని అప్పటిముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం చేయటానికి సమయం కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలు సందర్భాల్లో జగన్మోహన్ రెడ్డిని కలవడానికి వెళ్లి బయట నుంచని గంటల తరబడి వేచి ఉండి తిరిగి వచ్చిన రోజులు ఉన్నాయని ఇటీవల ఒక మిత్రుని వివాహ పత్రిక ఇచ్చేందుకు వెళితే గంటలు తరబడి ఎదురుచూసిన కనీసం అవకాశం ఇవ్వలేదని అన్నారు. ఇలాంటి అవమానాలు ఎన్నో భరించామని ఇబ్బందులు ఇక భరించలేమని తాను పార్టీ వీడుతున్నట్లు సామినేని ప్రకటించారు . అనేకసార్లు ఆత్మాభిమానం చంపుకొని బయట నిలబడి అవమానాలు భరించానని సామినేని వివరించారు. తాను పార్టీ మారేది పార్టీ మారితే పదవులు వస్తాయని కాదని మూడుసార్లు ఎమ్మెల్యేగా ప్రభుత్వ విప్ గా పని చేశానని అన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతిసారి విలువలు కలిగిన రాజకీయం చేయాలని చెప్పేవార ని జగన్మోహన్ రెడ్డి దగ్గర విలువ లు ,గౌరవం , విశ్వసనీయత లేదని సామినేని అన్నారు. కనీసం పార్టీ ఓడిపోయిన తర్వాత ఇటీవలవరదల సమయంలో జగన్మోహన్ రెడ్డి వెంట తాను వరద ప్రాంతాలకు వెళ్లిన సందర్భాల్లో కూడా ఆయన వ్యాఖ్యలు సరిగా లేవ నీ అన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న విలువలో కలిగిన రాజకీయ చేయాలన్న మూడు పార్టీలు కలిసి కూటమిగా ఉన్న ప్రభుత్వంలో చేరాలని తాను నిర్ణయించుకున్నానని సామినేని వివరించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను అభిప్రాయాలను జగన్మోహన్ రెడ్డి గౌరవించడం లేదని స్పష్టం చేశారు. జగ్గయ్యపేట నూతనంగా ఎంపికైన కౌన్సిల్ను పరిచయం చేయటానికి రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి వివరిస్తూ ఇంతకంటే ఏం చెప్పాలని ప్రశ్నించారు. తన మనసులోని ఆవేదనను బాధను కార్యకర్తలతో పంచుకోవాలని సమావేశం ఏర్పాటు చేశామని తనపై నమ్మకంతో తన వెంట నడిచే వారందరూ తనతో పాటు జనసేన పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. తన మాటకు విలువ ఇచ్చితనపై గౌరవంతో తన వెంట నడిచే వారి బాధ్యత తనదని తనపై నమ్మకం అభిమానం ఉన్నవారు తనతో కలిసి రావాలని కార్యకర్తలకు సామినేని ఉదయభాను సూచించారు. ఈనెల 22వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరుతున్నట్లు కార్యకర్తల సమావేశంలో సామినేని ఉదయభానుప్రకటించారు.

# వెల్వడం గ్రామంలో కూటమి ప్రభుత్వం 100 రోజుల పండుగ



**మైలవరం, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ భారతీయ జనతా పార్టీ ల కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 100 రోజులు ఐన సందర్భంగా ఈ రోజు మన వెల్వడం గ్రామం లో కచేరి సావిడి దగ్గర ఇది మంచి ప్రభుత్వం సభను ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ సభ లో ఎండిఓ మరియు మైలవరం ఎమ్మార్వో ముఖ్య అతిథిగా హాజరు అయ్యి, ఈ 100 రోజుల కూటమి ప్రభుత్వం లో జరిగిన ప్రభుత్వ పదకాలను వివరించడం జరిగింది. తదనంతరం గ్రామ కూటమి నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి కరపత్రాలను పంచి ప్రజలకు వివరించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో అధికారులు మరియు గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ఎంపీటీసీ సభ్యులు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరియు సెక్రటరీ మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ సచివాలయం సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా వేదికలో పాల్గొని సమస్యలను తెలుసుకున్న ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు నెట్టెం రఘురాం



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** మంగళగిరి ప్రజా వేదిక గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజావేదిక గ్రీవెన్స్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్ తో కలిసి పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను ఆయా శాఖల వారీగా పంపి వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా నెట్టెం రఘురాం తెలిపారు.

# మంత్రి నారా లోకేష్ దృష్టికి జర్నలిస్టుల సమస్యలు



**మైలవరం, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కి జర్న లిస్టుల సమస్యలు వివరించిన ఏపిఎంపీఏ నాయకులు, టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా, ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్, మంత్రి కొలుసు పార్థసారథి లను క్యాంపు కార్యాలయం లో ఏపిఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాంమ్ యాదవ్, మరియు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల వివిధ సమస్యలను మంత్రి లోకేష్, పార్థసారథిలకు శ్రీరాంమ్ యాదవ్ వివరించండం జరిగింది. సానుకూలంగా స్పందించిన లోకేష్ త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమణ, సోమేశ్వరరావు, రాజేష్, బొడ్డు విజయ్ బాబు, సూర్య, గోపి, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# జగ్గయ్య పేట డిపోలో నూతన ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య




**జగ్గయ్యపేట సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** జగ్గయ్యపేట విజయవాడల మధ్య నూతన ఎక్స్ప్రెస్ సర్వీసును ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ శుక్రవారం లాంచనంగా ప్రారంభించారు. శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ చేతుల మీదగా జగ్గయ్య పేట – విజయవాడ ఎక్స్ప్రెస్ సర్వీస్ ను అధికారులు ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ ప్రయాణికులకుఎలాంటి ఇబ్బందులు కలక్కుండా చర్యలు తీసుకోవాలని బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు మైనేని రాధాకృష్ణ, గట్టిడి దుర్గాప్రసాద్, కళ్యాణం కృష్ణారావు, కన్నెబోయిన రామలక్ష్మి, నకిరకంటి వెంకట్, ఇర్రి నరసింహారావు,సంగెపు బుజ్జిబాబు,గింజుపల్లి వెంకట్రావు, పూసల పుల్లారావు, గాలం శ్రీను, గింజుపల్లి కృష్ణ, కావేటి కృష్ణ, తూములూరి అశోక్, హైర్ బస్ ఓనర్లు, డిపో మేనేజర్ రఘురాం, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్)రజిని సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ చిలకా నాగేశ్వర రావు, డిపో సూపరిం టెండెంట్ బి. నాగేశ్వర రావు, డిపో యూనియన్ నాయకులు పాల్గొన్నారు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఏరోస్పేస్ విభాగంలో అంతరిక్ష మహాయాత్ర ఎగ్జిబిషన్



**మైలవరం సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల నందు ఏరోస్పేస్ విభాగం అద్వర్యంలో ఏర్పాటు చేసిన అంతరిక్ష మహా యాత్ర (స్పేస్ ఆన్ వీల్స్)కు సంభంధించిన ఎగ్జిబిషన్‌ను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ కె.అప్పా రావు ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో భారతీయ అంత రిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) రూపొందించి అభివృద్ధి పరచిన వివిధ ప్రయోగ వాహనములు మరియు ఉప గ్రహముల నమూనాలతో కూడిన సంచార వాహనమును విద్యార్థుల సందర్శనార్థం ఎర్పాటు చేయడం జరిగింది. ఈ సంచార వాహనమును భారతీయ విజ్ఞాన మండలి (ఆంధ్రప్రదేశ్ విభాగం) మరియు భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ సంయుక్త అద్వర్యంలో రూపొందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్.బి.రమేష్‌రెడ్డి, ఏరోస్పేస్ విభాగాదిపతి .పి.లోవరాజు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు మరియు స్థానిక పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం



**కాట్రేనికోన, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని కాట్రేనికోన 1 సచివాలయం పరిధిలో ప్రతి ఇంటికి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయం సిబ్బందితొ కలిసి మహిళలను కలిసి పారిసుద్యం పట్ల అవగాహన కల్పించారు చెత్తను బయట పడ వేయకుండా చెత్త బుట్టలు వాడాలని, తెలియజేసారు. చెత్త బుట్టలు పంపిణీ చేశారు. నీరు నిల్వ ఉండకుండా తగిన జాగర్తలు తీసుకోవాలని, వ్యాధులు వ్యాపించకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలి ప్రతి ఇంటికి తిరిగి తెలియజేసారు. అంతేకాకుండా స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బ్లీచింగ్ చెల్లించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు శ్రీనివాస్, సందీప్ ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరి మంచి కోరుతూ రాష్ట్ర ప్రగతికి పాటుపడుతున్న మంచి ప్రభుత్వం





**ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** అందరి మంచి కోరుతూ రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ ప్రజలందరితో మంచి ప్రభుత్వం అనిపించుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో కూటమిప్రభుత్వం 100 రోజులు పాలన పూర్తి చేసుకొందని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. దిగ్విజయంగా వంద రోజులు పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జగ్గయ్య పేట మండలం, వేదాద్రి గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో నాయకులు మరియు అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ అందరి మంచి కోరుతూ రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ ప్రజలతో ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంది కూటమీ సర్కారు. దిగ్విజయంగా వంద రోజులు పాలన పూర్తి చేసుకుంది అన్నారు. 2024 జూన్ 12న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సెప్టెంబర్ 20వ తేదీకి 100రోజులైంది. రాష్ట్ర ఖజానాను జగన్ మోహన్ రెడ్డి దివాళా తీయించినా 100 రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను చేశారన్నారు. మొదటి వందరోజుల్లో జగన్ ప్రభుత్వం రూ.250 పెన్షన్ పెంచడం తప్ప మరే ఇతర హామీని అమలు చేయలేదు అన్నారు. మళ్లీ జగనే వచ్చి ఉంటే కరెంట్ ఛార్జీల బాదుడు, కరెంటు కోతలు పెరిగి ఉండేవి అన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేది కాదు అన్నారు. పింఛన్ రూ.3 వేలకే పరిమితమై ఉండేదన్నారు. నేడు చంద్రన్న చల్లని పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారన్నారు. ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి 1వ తేదీనే ఇళ్ల వద్ద రూ.4వేలు ఇవ్వడం జరిగిందనిఅన్నారు. బకాయిలు రూ. 3వేలు కూడా కలిపి రూ.7వేలు పెన్షన్ ను 64లక్షల మందికి పైగా ఇవ్వడం దేశ చరిత్రలో తొలిసారి అని నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకున్నారు అన్నారు. తొమ్మిది డీఎస్సీల ద్వారా 1996 నుండి నేటి వరకు చంద్రబాబు ప్రభుత్వాలు 2,32,179 మంది ఉపాధ్యాయ నియామకాలు చేశాయి అన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతకు ద్రోహం చేశారని అన్నారు. పేదవారి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 100పైగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల పెన్నిధి అయ్యారు అని ఎమ్మెల్యే రాజగోపాల్ అన్నారు. విజయవాడ వరద బాధితులకు ప్రస్తుత ప్రభుత్వం ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం, 2 కేజీల బంగాళదుంపలు 2 కేజీల కందిపప్పు, 1 కేజీ చక్కెర, 1 లీటర్ పామాయిల్, బిస్కెట్లు అందించింది అని. ఆదివాసి ప్రాంతాలలో గతజగన్ ప్రభుత్వం గోదావరి వరద బాధితులకు 5 కేజీల బియ్యం, 50 గ్రాముల కందిపప్పు, 4 టమోటాలు, 4 బంగాళాదుంపలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించారని అన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను రూ. 5లక్షల నుండి రూ. 10లక్షలకు పెంచారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమరావతికి రూ.15వేల కోట్లు మంజూరు చేసింది. పోలవరం నిర్మాణానికి రూ.12,500కోట్లు కేంద్రం అనుమతి పొందారు. కర్నూలుజిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక పార్కులకు రూ. 25వేల కోట్లు పెట్టుబడులు, 75వేల మంది యువతకు ఉపాధికి కేంద్రం ఆమోదించిందన్నారు. వాట్సాప్ సందేశానికి స్పందించిన మంత్రి నారా లోకేష్, 25 మంది దివ్యాంగ విద్యార్థుల మార్కుల మెమోల్లో మార్పులు చేసి ప్రతిష్టాత్మకమైన %॥ఊ, శ్రీ।ఊ, ॥।ఊ% లలో ప్రవేశాలకు చొరవ తీసుకున్నారన్నారు. డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆగస్టు 23న స్వర్ణ గ్రామపంచాయతీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించారనీ. రూ.4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశార న్న రు. ఒకేరోజు సభలు నిర్వహించడం అతిపెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తూ వరల్డ్ రికార్డ్ యూనియన్ తమ రికార్డుల్లో నమోదు చేసిందని అన్నారు. ప్రజావేదిక, ప్రజాదర్బార్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ 50 వేలకు పైగా అర్జీల స్వీకరించి వాటి వాటికి పరిష్కార మార్గం చూపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, గ్రామ సర్పంచ్ గుడారు పేరయ్య, మాజీ సర్పంచ్ పసుమర్తి జగజ్జీవన్ రామ్, మాజీ ఎంపీటీసీ తూమాటి నాగేశ్వరరావు, క్లస్టర్ అడుసుమిల్లి ప్రభాకర్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కన్న జానకి రామయ్య,గుగులోతు శివ నాయక్, మూడు రాంబాబు, బండి వంశీకృష్ణ,బండి నరేష్,రవి, బుజ్జి,నాగయ్య మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవశాస్త్రంలో నవీన పోకడలు అనే అంశంపై ఒకరోజు జాతీయ సదస్సు



**మైలవరం సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** స్థానిక లక్కిరెడ్డి హామిరెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఒక్కరోజు జాతీయ సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఇళ్ల రవి తెలియజేశారు. దీనిలో భాగంగా మద్రాస్ సెంట్రల్ యూనివర్సిటీ వృక్ష శాస్త్ర పూర్వ విభాగపు అధిపతి ప్రొఫెసర్ మతివానన్, ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎం.వి .రాజం, బుందేల్ఖండ్ యూనివర్సిటీ నుండి ప్రొఫెసర్ దేశ్ ముక్, ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రొఫెసర్ రెడ్డి, కృష్ణ యూనివర్సిటీ నుండి ప్రొఫెసర్ పి.వి బ్రహ్మచారి, నాగార్జున యూనివర్సిటీ నుంచి ఎస్. ఎం. ఖాసిం, బ్యాంకాక్ మహిడాల్ యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ కంచిత్ తమ్మ సిరి, తదితరులు ప్రస్తుతం జీవశాస్త్రంలో జరుగుతున్న అంశాలపై తమ పరిశోధనలను వివరించారు. ఈ జాతీయ సదస్సు సంచాలకులు వృక్ష శాస్త్ర విభాగ్యపతి జె రాముడు మాట్లాడుతూ జీవశాస్త్రంలో ఆధునిక పోకడలను ఉపయోగించుకొని జీవుల అభివృద్ధికి పాటుపడాలని భవిష్యత్ తరాలకు అన్ని వనరులు అందజేయాలని తెలియజేశారు. ప్రస్తుతం ప్రపంచంలో క్రమానుగుణంగా జీవసంపద కోల్పోతున్నామని, వివిధ కారణాలవల్ల కోల్పోతున్న జీవ సంపదను భావితరాలకు అందించాలని సదస్సులో పాల్గొన్న శాస్త్రవేత్తలు తెలియజేశారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో మానవుని ఆలోచన వల్ల వాతావరణంలో వివిధ రకాలైన వాయువులు విడుదలవుతున్నాయని వాటి వల్ల జీవసంపదకు ముప్పు ఉందని, దీని ద్వారా హరితగృహప్రభావం, తుఫానులు, వరదలు వచ్చి భూమి మీద జీవ సంపదను ప్రమాదంలోకి నెట్టు వేయబడుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లో ఉన్న వివిధ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మరియు ప్రైవేటు డిగ్రీ కళాశాల నుండి అధ్యాపకులు మరియు పరిశోధక విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారు కూడా జీవశాస్త్రంలో నవీన పోకడల గురించి సదస్సులో వారి యొక్క అభిప్రాయాలను తెలియజేసినట్లు ఒకరోజు జాతీయ సదస్సు కన్వీనర్ జె .రాముడు తెలియజేశారు. ఈ జాతీయ సదస్సులో లక్కిరెడ్డి హనుమ రెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. రంగారావు మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# అప్పులు చేయకుండానే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం

**మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**



**పెనుగొండ, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** అప్పు చేయకుండా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నడుపుతున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని రానున్న ఆరు నెలల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి తీరుతామని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం లోని పెనుగొండ పంచాయతీ వద్ద కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పెనుగొండ గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజావేదికపై ఇది మంచి ప్రభుత్వం అనే లోగోను మాజీ మంత్రి, పోలిట్ బ్యూరో సభ్యులు ఆచంట నియోజకవర్గ శాసన సభ్యులు పితాని సత్యనారాయణ ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వంగా రాబోయే రోజుల్లో మరింత పేరు తెచ్చుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు .అనంతరం ప్రజల నుండి ప్రజా వేదిక ఫిర్యాదులను స్వీకరించారు. పెనుగొండ గ్రామపంచాయతీని మోడల్ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతానని పితాని సత్యనారాయణ అన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి శూన్యమని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు పంపిణీ, నిరుద్యోగులకు మెగాడీఎస్సీ, ధాన్యం కొనుగోలు పెండింగ్ బకాయిలు చెల్లింపు, వరద బాధితులకు ఆర్థిక సహాయం, దీపావళి నుండి మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు చేరువుగా ఉంటూ ఇది మంచి ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందిందని అన్నారు. గ్రామపంచాయతీల నిధులు విధులు ఇచ్చి గౌరవించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి,మాజీ ఎమ్మెల్సీ మల్లుల లక్ష్మీనారాయణ, ప్రముఖ వైద్యులు కలిదిండి రామచంద్ర రాజు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో బిజెపి జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 సభ్యత్వ నమోదు కార్యక్రమ శిబిరాన్ని ప్ర జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అడ్డురి శ్రీరామ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పరుస్తూ మన ఆంధ్ర ప్రదేశ్ కూడా అభివృద్ధి చేస్తున్నారు అనిఅభివృద్ధిని చూసి చాలా మందిని ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ సభ్యత్వం పొందుతున్నారు అని అన్నారు. బిజెపి సభ్యత్వం పొందాలనుకున్నవారు. దగ్గర్లో ఉన్న బిజెపి కార్యకర్తలను నాయకులు సంప్రదించి సభ్యత్వాన్ని పొందవచ్చు అని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అడ్డురి శ్రీరామ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు అన్నేపాగ ప్రపుల్ల శ్రీకాంత్, మాదల రమేష్, ఎన్టీఆర్ జిల్లా సభ్యత నమోదు కో ఇన్చార్జి పొరుగింటి నరసింహారావు, సీనియర్ నాయకులు జిల్లా కోర్ కమిటీ సభ్యులు కీసర రాంబాబు, జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి, రాష్ట్ర యువ మోర్చా సభ్యత్వాల కో ఇంచార్జ్ గుటిక శివకృష్ణారెడ్డి, పట్టణ సభ్యతల ఇంచార్జ్ యాంపొంగు రాజా, జగ్గయ్యపేట మండలం సభ్యత్వాల ఇంచార్జ్ దండు సుబ్బరాజు, వత్సవాయి మండల అధ్యక్షులు పాపినేని వీరబాబు, జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు చేపూరి వెంకటాచారి, జగ్గయ్యపేట మండల సభ్యత్వాల కో ఇంచార్జ్ పళ్ళ శాంతారావు, జగ్గయ్యపేట, సీనియర్ నాయకులు మేదూరు వెంకటేశ్వరరావు, పసుపులేటి శ్రీకృష్ణ, గొల్లపూడి మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు





**కాట్రేనికోన సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ముమ్మిడివరం పరిధిలోని కాట్రేనికోన మండలం కాట్రేనికోన మండల పరిషత్ కార్యాలయంలో పోషకాహార మహోత్సవాలలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించడమైంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ ఐ విమల మాట్లాడుతూ వెయ్యి రోజులు సంరక్షణ గురించి అనగా గర్భిణీ, బాలింతలకు రక్తహీనతకు గురికాకుండా తీసుకోవలసిన పౌష్టికాహారం, చిరుధాన్యాలు, ఆకుకూరలు, గ్రుడ్డు, పాలు సక్రమముగా ప్రతిరోజూ తీసుకోవాలని తెలియజేశారు. సూపర్ వైజర్ శ్రీమతి కెవివిఎస్ తులసి కుమారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు గర్భం దాల్చిన దగ్గర నుండి బిడ్డకు జన్మనిచ్చే వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తల్లులకు అవగాహన కలిగించడం జరిగింది. సూపర్వైజర్ కుమారి ఎల్ వి రమణి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవటం ఎంతో ముఖ్యమని తెలియ జేసారు. సూపర్ వైజర్ శ్రీమతి సిహెచ్ జయవాణి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, సమయానికి తగిన ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు.తల్లులకు వంటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయమైనది. ఎంపీడీఓ ఎస్ వి చలం మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలు ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహారంపై అవగాహన కలిగించుకోవాలని తెలిపారు. తహసీల్దార్ పి సునీల్ కుమార్ మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకుని అందరూ సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలని మరియు ప్రభుత్వం అందించే పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్,ఎం ఈ ఓ వెంకట రమణ, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# కాసులు ఇచ్చుకో..పై అంతస్తు నిర్మించుకో

- పిఠాపురం మున్సిపల్ కార్యాలయం టౌన్ ప్లానింగ్ అధికారి అవినీతికి అడ్డ కట్టలు లేవు
- స్థానికులు గ్రీవెన్స్ లోకలెక్టర్‌కి ఇచ్చిన ఫిర్యాదుల సైతం బుట్ట దాఖలు. అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారినా పిఠాపురం జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ అడ్డాలో అస్తవ్యస్తంగా మారిన టౌన్ ప్లానింగ్ వ్యవస్థ



**గొల్లప్రోలు, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** కాసులు ఇచ్చుకో. పై అంతస్తు కట్టుకో. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిత్యం వహిస్తున్న పిఠాపురం మున్సిపల్ ప్రణాళిక విభాగం. పిఠాపురం పట్టణపరిధిలో.జీవో 2 నీ. మించి ఇటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా బహుళ అంతస్తుల భారీ భవనాల వెనుక పెద్ద ఎత్తున అవినీతి చేతులు మారుతున్నాయని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి పిఠాపురం మున్సిపల్ ప్రణాళిక విభాగంలో10. సంవత్సరాల నుండి. పాతుకుపోయి స్థానిక రాజకీయనాయకులుప్రజలతో కాసులు కురిసే పరిచయాలు ఏర్పరచుకుని ఇక్కడే తిష్ట వేసిన సదర్ అధికారి బల్ల కింద చేయి సహకరిస్తున్నారన్న విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. సామాన్యుడు ఎవరైనా ఒక ఇటుక వరస కట్టినట్లయితే అమాంతంగా సామాన్యుడిపై విరుసుకు పడే అధికారి బడా బాబుల అక్రమ నిర్మాణాలకు అండగా నిలవడంపై పలు రకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి పిఠాపురంలో ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల వ్యవస్థ లో జిల్లా కలెక్టర్ సమక్షంలో నమోదైన ప్రజాప్రతియోధులను సైతం తప్పుదారి పట్టిస్తున్నారన్న సమాచారము గట్టిగానే వినిపిస్తుంది ఇటీవల పిఠాపురం ప్రసిద్ధి చెందిన శ్రీ పాద వల్లభ పుణ్యక్షేత్రం చుట్టుపక్కల వాలిపోయి దీనస్థితిలో కిజారుకున్నపలుభవనాలపై అక్కడ స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్త పరచడంతో పిఠాపురం.

# పశ్చిమలో తుడిచిపెట్టుకుపోతున్న వైసిపి

- ఒక్కొక్కరుగా పార్టీకి రామ్ రామ్ చెబుతున్న నేతలు

– టిడిపి వైపు గ్రంధి శ్రీనివాస్ చూపు?



**భీమవరం, సెప్టెంబర్ 20, మనం బ్యూరో :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మొత్తానికి తుడిచిపెట్టుకుపోయే పరిస్థితి కనిపిస్తోంది. ఉన్న నాయకులు అంతా ఒక్కొక్కరుగా పార్టీకి గుడ్ బై చెప్పేస్తున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మొట్టమొదటి సారిగ్గా మాజీ మంత్రి ఆళ్ల నాని, తదితరులు పార్టీ గుడ్ బై చెప్పిన విషయం తెలిసిందే. అదేవిధంగా అంతకుముందు కొత్తపల్లి సుబ్బారాయుడు వైసిపికి రాజీనామా చేశారు. ఇటీవల జడ్పీ ఛైర్మన్ గంట పద్మశ్రీ కూడా రాజీనామా చేసి టిడిపిలో చేరిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ జడ్పీ ఛైర్మన్ మేకా శేషుబాబు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు భీమవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఇప్పుడు వైసీపీకి రాజీనామా చేసి టిడిపి తీర్థం తీసుకునేందుకు సిద్ధం అవుతున్నట్లు ప్రచారం. జోరుగా సాగుతోంది. ఈ విధంగా ఆ పార్టీ మొత్తానికి ఖాళీ అయిపోతోంది. ఇక టీటీడీ ప్రసాదంలో గొడ్డు కొవ్వు కల్తీ చేశారని అపవాదు కూడా వైసిపి మూట కొట్టుకోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ దెబ్బ వైఎస్ఆర్ సీపీకని నామరూపాలు లేకుండా చేసేస్తుందని మరో ప్రచారం సాగుతోంది.

# రైతులు పంటలపై డ్రోన్‌తో కషాయాలను పిచికారి చేయించండి

– పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి, సెప్టెంబర్ 20(మనం న్యూస్) :** రైతులు తమ పంట పొలాలలో రసాయన ఎరువులు వాడకుండా కషాయాలను డ్రోన్ ద్వారా పిచికారి చేయించి అధిక దిగుబడులు సాధించాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.శుక్రవారం పి.రాజవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా కషాయాలను పిచికారీ చేసే డ్రోన్ ను ఎమ్మెల్యే ప్రారభించారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ప్రస్తుతం వరి పంటలో కనిపించే చీడపీడలకు నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, ఇంగువ, మజ్జిగలను సిబ్బంది సూచించిన మేరకు డ్రోన్ ల ద్వారా పంటకు పిచికారీ చేయాలని తెలిపారు .డ్రోన్ ద్వారా పిచికారీ చేయడానికి ఒక ఎకరానికి కేవలం రూ.250లు అతితక్కువ ఖర్చుతో డ్రోన్ ను ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకుని తమ పంటకు ఎటువంటి హానికర రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతివ్యవసాయ సిబ్బందిచే తయారుచేసే కషాయాలను ఉచితంగా పొంది డ్రోన్ ద్వారా పిచికారీ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్,డి.పి.ఎం తాతారావు,ఎన్.ఎఫ్.ఎ హుస్సేన్,ఎం.టి వెంకటేశ్వర్,మాస్టర్ ట్రైనర్ ధర్మరాజు,యూనిట్ ఇన్చార్జులు,డిజిటల్ పర్సన్స్,ఐ.సి.ఆర్.పిలు, రైతులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి



**కాట్రేనికోన సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమం కాట్రేనికోన గ్రామంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి 100 రోజుల్లో ప్రభుత్వం చేసిన మంచి పనులను గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు ,ఎంపీడీవో ఎస్ వెంకటాచలం, తహసిల్దార్ సునీల్ కుమార్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వాసంశెట్టి రాజేశ్వరరావు, విత్తనాల బుజ్జి, పి ఎస్ ఎన్ రాజు, విత్తనాల వెంకట రమణ, మాదే యోగేశ్వరి, మోటమర్రి సత్యనారాయణమూర్తి, కడలి వెంకట సత్యనారాయణ, జగడం విజయ్ కుమార్, ఉరం కృష్ణ,రేవు వెంకటరమణ, సచివాలయ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.